క్లుప్తంగా

నూతన రేషన్ కార్డులు అందించాలి

మల్హర్(మహాముత్తారం): అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని బీజేపీ యువ మోర్చా నాయకుడు బండా శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు నూతనంగా పెళ్లిలు జరిగిన దంపతులకు రేషన్ కార్డు అందించింది లేదన్నారు. గృహలక్ష్మి పథకం పేరిట రూ.మూడు లక్షలు ఇస్తామని చెప్పి అందులో రేషన్ కార్డు అప్లికేషన్‌లో పెట్టమని అడగడం అపహాస్యంగా ఉందని ఆరోపించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇలాంటి స్కీమ్స్ పెట్టి ప్రజలను గందరగోళంలో నెట్టాలని ప్రయత్నం చేయడం జరుగుతుందని విమర్శించారు.

బియ్యం అందజేత



మల్హర్(మహాముత్తారం): మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మంత పోషక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ యువజన నాయకడు లక్కిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, నాయకులు గురువారం పరామర్శించారు. పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ ఆదేశాల మేరకు పరామర్శించి 50కేజీల బియ్యం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు తూడి పుల్లారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు తిప్పనపల్లి సురేందర్, హనుమాన్ టెంపుల్ చైర్మన్ గంట దేవేందర్‌రెడ్డి, వార్డు సభ్యుడు తిప్పనపల్లి సుమలత రమేష్ పాల్గొన్నారు.

ఇంటింటా సర్వే




భూపాలపల్లి రూరల్: కలెక్టర్ ఆదేశాల మేరకు 16వ వార్డు సుభాష్ కాలనీ, రామ్‌నగర్ కాలనీలో కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లల సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఇంటింటికీ సర్వే నిర్వహించారు. కౌన్సిలర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. అనాథలుంటే వారిని గుర్తించి ప్రభుత్వం నుంచే వచ్చే పెన్షన్, విద్య, ఉద్యోగ అవకాశం వారికి కల్పించడం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీ బిల్ కలెక్టర్ సదానందం, మెప్మా సిబ్బంది మమత పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం



టేకుమట్ల: మండలంలో నూతనంగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై గట్ల సుధాకర్‌ను గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. దాసారపు సదానందం, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, మాదం కొమురయ్య, మోతె రాజమౌళి, శాస్త్రాల కిరణ్, నాంపెల్లి వీరేశం, తోడేటి కుమార్ తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌కు..



టేకుమట్ల: మండలంలో ఇటీవల తహసల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన మంజులను రేషన్ డీలర్ల మండల అధ్యక్షురాలు తోట పద్మ ఆధ్వర్యంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. సన్మానించాన వారిలో నన్నె శంకరమ్మ, తోట సంధ్య, వంగ సరిత, కాసర్ల సరళ, నేరేళ్ల స్వప్న రామకృష్ణ, సుంకర ప్రసన్న, జంగోపెల్లి శారద, పైడిపెల్లి స్వామి, రవీందర్, డీటీ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ విజయ్, ఆర్ సంతోష్ ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

చిట్యాల: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గొల్కొండ బిక్షపతి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బైపీసీలో 01 (బీసీ), ఎంపీసీలో 07 (ఎస్సీ 6, ఎస్టీ 1,) ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు కళాశాలలో సంప్రదించాలని కోరారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

మల్హర్: మండలంలోని చిన్నతూండ్ల గ్రామంలోని వరద బాధితులకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి గురువారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని 80 కుటుంబాలకు బియ్యం, నూనే, పప్పులు, ఉప్పు, ఆలుగడ్డ, ఉల్లిగడ్డ, కారం, పసుపు తదితర సరుకులను అందజేశారు. నష్టపోయిన బాధితులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి సమస్యలను కలెక్టర్, మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన వెల్లడించారు. నష్టపోయిన ప్రతీ కుటుంబానికి ప్రభుత్వం నష్ట పరిహారాన్ని అందజేస్తుందని మనోధైర్యం కల్పించారు. అనంతరం ఇటీవల చనిపోయిన బాధిత కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎంపీపీ అరెపల్లి దేవక్క కొమురయ్య, ఎక్లాస్‌పూర్ సర్పంచ్ చెన్నావేన సదానందం, ధాన్వాడ ఉపసర్పంచ్ రమేష్, మాజీ జెడ్పీటీసీ దుర్గం మల్లయ్య, మల్హర్ మండల యాదవ సంఘం మండల అధ్యక్షుడు బొంతల రాజు, శ్రీనివాస్, బాపు, ఐలయ్య, సతీష్, మల్లేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.



మల్హర్: సరుకులు అందజేస్తున్న నారాయణరెడ్డి

వరద బాధితులకు అండగా..

టేకుమట్ల (రేగొండ): వరద బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం రేగొండ మండలంలోని నారాయణపూర్‌లో ఇటీవల కురిసిన వర్షాలకు సర్వం కోల్పోయి నిరాశ్రయులైన వారిని పరామర్శించి, మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో వరద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా కల్పించారు. వరదల్లో సర్వం కోల్పోయిన బాధితులను ప్రభుత్వం జెన్కోసేవ్, సింగరేణి, విపత్తు నిధుల ద్వారా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్థిక సాయంగా ఒక్కో కుటుంబానికి రూ.50వేలు, మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు, పంట నష్టరైతులకు ఎకరాకు రూ.రూ.2లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గైకోటి రవి, నాయకులు శ్రీనివాస్, సమ్మయ్య, భద్రయ్య, తిరుపతిరావు, పాణీ, రవి, మోటం రవి, తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న గండ్ర సత్యనారాయణరావు

సామాజిక తనిఖీ బృందాలకు సహకరించాలి

కాటారం: మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా మండలంలో కొనసాగిన పనులపై నిర్వహించనున్న 13వ విడత సామాజిక తనిఖీకి వచ్చిన బృందాలకు ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు సహకరించాలని ఎంపీపీ పంతకాని సమ్మయ్య సూచించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉపాధిహామీ అధికారులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, తనిఖీ బృందం సభ్యులతో ఎంపీపీ సమన్వయ సమావేశం నిర్వహించారు. తనిఖీ బృందాలు మండలంలోని గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన పనులను పరిశీలించి నివేదికలను తయారు చేసి ప్రజావేదికలో నివేదిస్తారని పేర్కొన్నారు. గ్రామాల్లో ఉపాధిహామీ పనులను సంబంధించిన వివరాలు, పని ప్రదేశాలతో పాటు తనిఖీ బృందం సభ్యులు అడిగి పలు అంశాలకు సంబంధించిన వివరాలను వారికి పారదర్శకంగ అందజేయాలని ఎంపీపీ సూచించారు. ఈ సమావేశంలో కాటారం, మహాముత్తారం ఎంపీడీఓలు శంకర్ నాయక్, పెద్ది ఆంజనేయులు, ఏపీఓ వెంకన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ సమ్మయ్య

‘గృహలక్ష్మి’ దరఖాస్తు గడువు పెంచాలి

కాటారం: గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువు పెంచి అర్హులైన లబ్ధిదారులందరికీ అందేలా చూడాలని యూత్ కాంగ్రెస్ డివిజన్ కార్యదర్శి కడారి విక్రమ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వైన్‌షాప్ టెండర్లకు 15 రోజులు గడువు ఇచ్చి గృహలక్ష్మి పథకానికి కేవలం మూడు రోజులు మాత్రమే గడువు ఇవ్వడం విడ్డూరమన్నారు. గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ధ్రువీకరణ పత్రాల కోసం మీ సేవల చుట్టు ప్రదక్షనలు చేస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం నెల రోజుల పాటు గృహలక్ష్మి దరఖాస్తుల గడువు పెంచాలని తెలిపారు.

నేటి నుంచి సర్వే

మహదేవపూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారుల కోసం నేటి నుంచి సర్వే నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ తహసీల్దార్ కృష్ణ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న వారి ఇంటి వద్దకు వెళ్లికి సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారు ఏదైన పత్రాలు సమర్పించకుంటే సర్వే బృందాలకు ఇవ్వాలని కోరారు.

నాయకపోడు కాలనీల్లో ‘గండ్ర’ పర్యటన

భూపాలపల్లి రూరల్: ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఏఐసీసీ పిలుపుతో నందిగామ గ్రామంలోని నాయకపోడు కాలనీల్లో ఆదివాసీ, గిరిజన సంరక్షణ హస్తం పేరిట కాంగ్రెస్ నాయకులు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి నియోజకవర్గ పరిధిలోని నందిగామ గ్రామంలో సత్యనారాయణరావు పల్లెనిద్ర చేశారు. గ్రామస్తులతో కలిసి భోజనాలు చేశారు. నందిగామ గ్రామంలో గురువారం తెల్లవారుజామునే కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి గ్రామంలో నాయకపోడువాడల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సమస్యలు తెలుసుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు సుంకరి చంద్రయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి రూరల్: పర్యటిస్తున్న సత్యనారాయణరావు

పరామర్శ

చిట్యాల: మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన గంగినవేని సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులను పీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు గురువారం పరామర్శించారు. ఆయన వెంట మండల నాయకులు నల్ల రాజిరెడ్డి, దూదిపాల బుచ్చిరెడ్డి, సంగ అశోక్, జాలిగపు రవి, సుంకరి రాజ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యం



సీమంతం చేస్తున్న సీడీపీఓ రాధిక

మహదేవపూర్: తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యం కలుగుతుందని సీడీపీఓ రాధిక అన్నారు. తల్లిపాల వారోత్సవాల ముగింపులో భాగంగా మహదేవపూర్ ప్రాజెక్టు పరిధిలో గురువారం తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు తాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణిబాయి, జెడ్పీటీసీ అరుణ, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు సరస్వతి, మమత, నాగారాణి, రమాదేవి, భాగ్యలక్ష్మి, వీణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ పరిరక్షణే పీఆర్‌టీయూ ధ్యేయం



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాయకులు

టేకుమట్ల(రేగొండ): విద్యారంగ పరిరక్షణే పీఆర్‌టీయూ ధ్యేయమని రేగొండ మండల పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు దుస్స సధాకర్ అన్నారు. గురువారం రేగొండ మండల కేంద్రంతో పాటు, మండలంలోని రంగయ్యపల్లి ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పాటు, ఉపాధ్యాయ హక్కులకు భంగం కలిగించకుండా పీఆర్‌టీయూ పని చేస్తుందని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు కామిడి సతీష్‌రెడ్డి, మండల కార్యదర్శి మహేందర్, కరణ్, శ్యాంసుందర్‌రెడ్డి, పద్మజ, విజయ్‌కుమార్, మనోరమ, నిర్మలాదేవి, జ్యోతి, రఘువీర్, శ్రీలత, రఘు పాల్గొన్నారు.

వైద్యశిబిరాల ఏర్పాటు

మంగపేట: మండలంలోని రమణక్కపేటలో చుంచుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి యమున ఆధ్వర్యంలో గురువారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 46 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, వ్యక్తి గత పరిశుభ్రత, జనావాసాల్లోని పరసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో హెచ్‌వీ ముత్తమ్మ, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

దొడ్లకొత్తూరులో..

ఏటూరునాగారం: మండలంలోని కొండాయి హెల్త్ వెల్నెస్ సెంటర్ డాక్టర్ ప్రణీత్‌కుమార్ దొడ్ల కొత్తూరు గ్రామంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఇటీవల వరదల వల్ల వ్యాధికి గురైన వారిని గుర్తించి చికిత్సలు అందజేశారు. పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సమ్మక్క, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్నా వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ఎస్ఎస్ తాడ్వాయి: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంలో రేపు(శనివారం) టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు సుతారి పాపారావు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని ఇందిరానగర్ జెడ్పీ పాఠశాలలో మహాధర్నా పోస్టర్‌ను ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, రవీందర్, సర్దార్, యాదగిరి, సాంబయ్య, బాబురావు, రజిత, వెంకటలక్ష్మి, పుల్లయ్య పాల్గొన్నారు.

ఏటూరునాగారం: జిల్లా కేంద్రాలలో ఈనెల 12వ తేదీన నిర్వహించే ర్యాలీ ధర్నాను విజయవంతం చేయాలని యూఎస్‌పీసీ జిల్లా నాయకులు చెంచయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల ఆవరణలో భోజన విరామ సమయంలో ధర్నా పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగస్తులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్‌పీసీ సభ్యులు పల్లె నాగరాజు, కిరణ్, రాజేష్ , భూమి రెడ్డి సారయ్య రాజన్న, శ్రావణ్, ఉపాధ్యాయులు రాంబాబు, వెంకటేశ్వర్లు, రవికుల శేఖర్, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి

భూపాలపల్లి రూరల్: విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి చెందిన సంఘటన గురువారం భూపాలపల్లి మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో చోటు చేసుకొంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వేముల శ్రీనివాస్‌కు సంబంధించిన గేదె రోజు వారిలాగా మేతకు వెళ్లింది. పశువులు ఇంటికి వస్తున్న క్రమంలో కుక్కలు వెంటపడగా దగ్గరగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైరుకు ప్రమాదవశాత్తు తగిలి షాక్ గురై మృతి చెందిందని తెలిపారు. పాడి గేదె విలువ సుమారుగా రూ.55 వేలు ఉంటుందన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు రైతు శ్రీనివాస్ వేడుకుంటున్నారు.



నేరేడుపల్లి గ్రామంలో మృతి చెందిన పాడిగేదె

ఉపాధ్యాయులను నియమించాలని వినతి

వెంకటాపురం(కె): మండల పరిధిలోని వాడగూడెం ఎంపీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జాడి ఈశ్వర్ మండల విద్యాశాఖ కార్యాయలంలో కోఆర్డినేటర్ యశోదకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాడి ఈశ్వర్ మాట్లాడుతూ.. విద్యాసంవత్సరం ప్రారంభంలో పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు ఉన్నారని, కాని మధ్యలో ఒక ఉపాధ్యాయుడిని పాత్రాపురం పాఠశాలకు డిప్యూటేషన్‌పై పంపించారిని అన్నారు. మరో ఉపాధ్యాయుడు మెడికల్ లీవ్ పెట్టడంతో పాఠశాలో ప్రస్తుతం ఒకరే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న ఒక్కరూ లీవ్ పెడితే పాఠశాలలో ఉపాధ్యాయులే లేకుండా పోతారని అన్నారు. అధికారులు పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



వినతిపత్రం అందజేస్తున్న జాడి ఈశ్వర్

గద్దర్ మృతి తీరనిలోటు

టేకుమట్ల: ప్రజా గాయకుడు, యుద్ధనౌక గద్దర్ మృతి తెలంగాణ సమాజానికి తీరనిలోటని బీఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరేళ్ల రామ కృష్ణ గౌడ్, కళాకారుల సంఘం జిల్లా నాయకులు పాల్సాని దేవేందర్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో గద్దర్‌కు చిత్రాపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో తనదైన ముద్ర వేసిన ఆయన సేవలు ఎంతో మందికి ఆదర్శమన్నారు. భౌతికంగా లేకపోయినా చిరంజీవిగా ఆయన ఆశయాలు ప్రజలకు నిరంతరం మేల్కొనేలా చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, స్వామి, రాము, సారయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.



గద్దర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం



బాలామృతం పంపిణీ చేస్తున్న సర్పంచ్ రాజిరెడ్డి

భూపాలపల్లి రూరల్: అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పౌష్టికాహారం అందుతుందని గర్భిణులు, బాలింతలు, పేర్లు నమోదు చేసుకోని పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సర్పంచ్ రాజిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నాగారం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలికలకు కిశోరామృతం, బాలలకు బాలామృతం పంపిణీతోపాటు పిల్లలతో హ్యాండ్ వాష్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పిన్‌రెడ్డి రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వం బలోపేతం చేస్తుందని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొంగొండ వినోదసాయి కృష్ణ, కార్యదర్శి రాములు, అంగన్‌వాడీ టీచర్లు రజిత, సరితచ రజిత, భారతి, రమా, శిరీష, స్వర్ణలత, ఆయాలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

‘ప్రజలను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం’

చిట్యాల: రాష్ట్ర ప్రభుత్వం అమలు కాని హామీలు ఇస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఓడెలు గురువరాం ఒక ప్రకటనలో ఆరోపించారు. గృహలక్ష్మీ పథకం పేరుతో ప్రజలను మభ్యపెడుతూ రూ.మూడు లక్షలు ఇస్తామని చేప్పుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేసిన దఖాలాలు లేవన్నారు. దళిత బంధు, గిరిజన బంధు, మైనార్టీ బంధు, రైతు రుణమాఫీ, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, బీసీ బంధు, ఇలాంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల వద్ద నుంఛ ఓట్ల రూపంలో మరోక కొత్త నాటకం ఆడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మండల అధికారులకు గృహలక్ష్మీ పథకంలో ఇచ్చిన దరఖాస్తులను తీసుకుని ఏలాంటి రసీదు ఇవ్వడం లేదని అలాంటిప్పుడు పేదవాడికి నమ్మకం ఎలా కలుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన ప్రతి గృహలక్ష్మీ పథకం దరఖాస్తుకు రసీదు ఇచ్చి అప్‌లై చేసిన పేద వారికి ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

నులిపురుగుల నివారణకు కృషి



ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న డాక్టర్ సుచరిత



మాత్రలు వేస్తున్న డాక్టర్ చాముండేశ్వరి

ఏటూరునాగారం: విద్యార్థుల్లో నులిపురుగల సమస్యల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్నట్లు గోగుపల్లి హెల్త్ వెల్నెస్ సెంటర్ వైద్యురాలు సుచరిత తెలిపారు. గురువారం మండలంలోని రామన్నగూడెం ప్రాథమిక పాఠశాలలో వైద్యురాలు మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కడుపులో నులి పురుగులు ఉండడం వల్ల మనిషి తెల్లబడటం, నీరసనంగా ఉండడం ఉంటుందన్నారు. తరుచు ఆరోగ్య సమస్యలు వస్తే మెరుగైన చికిత్సలు అందించాలని సూచించారు. ఉపాధ్యాయులు స్వర్ణలత, సుజాత, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

కండ్ల కలకలపై విద్యార్థుల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఏటూరునాగారం హెల్త్ వెల్నెస్ సెంటర్ డాక్టర్ చాముండేశ్వరి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసి కలకపై అవగాహన కల్పించామన్నారు. ఆశ కార్యకర్త శారద, తదితరులు ఉన్నారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలి

ములుగు రూరల్: ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ భూక్య దేవ్‌సింగ్ అన్నారు. గురువారం మండలంలోని ఇంచర్ల శివారులో గల అంబేద్కర్ కాలనీని ఆయన సందర్శించి మాట్లాడారు. మూడు సంవత్సరాలుగా నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్న స్థలాలకు పట్టాలు జారీ చేయకపోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం ఇళ్ల సట్టాలతో పాటు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాదె శంకర్, కుమార్, రజిత, హుస్సేన్, రతన్, సుజాత, సావిత్రితో పాటు తదితరులు పాల్గొన్నారు.